APMUL003-48/01/1/2006-TC Oct & Nov 2007

## ఖుర్‌ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్‌ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్‌ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్‌ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖెజారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియేగించుకోవలసిందిగా విన్నవి. ుకుంటున్నాము.

**ALFURQAN BOOK DEPOT**
**& GENERAL STORE**
Near Ahlehadees Mosque, S.Muhalla,
Khaleelpura, Karimnagar - 505 001. (A.P.)
Prop. **S.K.A. RAHEEM (Farhan)**
**Cell: 9966563191**

మా వద్ద ఖుర్‌ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

**తెలుగు 30 భాగాలు - రూ.300/-**
**ఉర్దూ 30 భాగాలు - రూ.300/-**
**ఇంగ్లీష్ 30 భాగాలు - రూ.400/-**

Contact Address :-
**FIKRE AKHIRATH**
**(TELUGU MONTHLY)**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

Rs.10/-

Printed at:
Front Line Printers S.No. 276, Sai Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyd. (A.P.)

K2224/PRESS 5B/105/06-07



మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

## (పరలోకచింత)

## FIKRE AKHIRATH

**Monthly Magazine**

فکر آخرت

**Reg. No. 2164**

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878

ప్రకాశకులు

**ఇదారె ఫిక్రె ఆఖిరత్**

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

# హజ్, ఉమ్రహ్ ఆదేశాలు

ముస్లిములు హజ్, ఉమ్రహ్ ఎలా ఆచరించాలి :- ముస్లిములందరూ తమప్రార్థనలను, ఆరాధనలను, విధులను హజ్, ఉమ్రహ్‌లను ప్రవక్త (స) సాంప్రదాయం ప్రకారం ఆచరించటానికి ప్రయత్నించాలి దీనివల్ల అతనికి అల్లాహ్ ప్రేమ అల్లాహ్ క్షమాపణ లభిస్తుంది. అల్లాహ్ ఆదేశం :- قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ۝ ఇలా పలుకు "మీరు నిజంగానే దేవున్ని ప్రేమిస్తే నన్నే అనుసరించండి. దేవుడు మిమ్మల్ని ప్రేమిస్తాడు, మీ పాపాలను క్షమిస్తాడు దేవుడు ఎంతో క్షమించేవాడూ, కరుణించేవాడూను.

హజ్ రకాలలో అన్నిటికంటే ఉత్తమమైనది హజ్ "తమత్తుఉ" అయితే తనవెంట జంతువును తీసుకురాకుండా ఉండాలి, ఎందుకంటే ప్రవక్త (స) తన అనుచరులకు తమత్తుఉ గురించే ఆదేశించారు, నొక్కి చెప్పారు. ఇంకా ఇలా అన్నారు. "ఒకవేళ నాకు తరువాత తెలిసిన విషయం ముందు తెలిసి ఉంటే నా హజ్ కొరకు జంతువును తీసుకురాకుండా ఉండే వాడిని, ఇంకా ఈనాడు మీతోపాటు తలవెంట్రుకలు కత్తిరించి నిబంధనలనుండి తొలగిపోయేవాడిని.

★**హజ్ తమత్తుఉ :-** హజ్ తమత్తుఉ అంటే హాజీ హజ్ దినాలలో ఉమ్రహ్ చేసి తన తల వెంట్రుకలు కత్తిరించి ఇహ్‌రామ్ తొలిగించాలి. ఆతరువాత మళ్ళీ హజ్ కొరకు ఇహ్‌రామ్ ధరించి హజ్‌చేయాలి.

★**ఉమ్రహ్ పద్ధతి :-** ఇహ్‌రామ్ ధరించేవారు అధికంగా ఉన్న వెంట్రుకలు, గోళ్ళు, కత్తిరించుకోవటం ప్రవక్త (స) సాంప్రదాయం వీటిని కత్తిరించడం ఇస్లామ్‌లో అనుమతించబడింది. జనాబత్ గుసుల్‌లా గుసుల్ (స్నానం) చేయాలి అదేవిధంగా పురుషులు కుట్టబడిన వస్త్రాలు తొలగించి దుప్పట్లు ధరించడం తప్పనిసరి విధి. ఇవి పరిశుభ్రమైనవిగా ఉండాలి. వీటిలో ఒక దాన్ని నడుముకు కట్టుకోవాలి రెండవదాన్ని కప్పుకోవాలి. ఇది ప్రవక్త(స) సాంప్రదాయం, అయితే స్త్రీలు ఎటువంటి దుస్తులనైనా ధరించవచ్చును, కానిపురుషుల అనుకరణకు గురిచేసే దుస్తులను, పురుషులను రెచ్చగొట్టే దుస్తులను, కల్లోలానికి గురిచేసే దుస్తులను ధరించరాదు స్త్రీ పురుషులిరువురూ తల్‌బియహ్ పఠిస్తూ ఉండాలి. తల్ బియహ్.

**" لبيك اللهم لبيك، لبيك لاشريك لك لبيك، إن الحمد والنعمة لك**
**والملك لاشريك لك "**

**నేను హాజరయ్యాను ఓ అల్లాహ్ నేను హాజరయ్యాను నేను కేవలం నీ కోసమే హాజరయ్యాను, నిస్సందేహంగా స్తోత్రాలూ, అనుగ్రహాలు, అధికారం కేవలం నీకే చెందినవి ఇంకా నీకు ఎవరూ సాటిలేరు.**

1. లబ్బైక్ అంటే "ఓ అల్లాహ్ నీవు మమ్మల్ని హజ్, ఉమ్రహ్ చేయమని ఆదేశించావు, నేను నీ ఈ ఆహ్వానాన్ని స్వీకరిస్తూ నీసన్నిధిలో హాజరయ్యాను.

2. ముహ్రిమ్ మక్కా చేరిన వెంటనే బైతుల్లాహ్ చుట్టూ 7 సార్లు ప్రదక్షణ. చేయాలి, దీన్ని హజరె అస్వద్ నుండి ప్రారంభించాలి దాని తోనే ముగించాలి. తవాఫ్‌లో "ఇజ్‌తిబా" చేయడం ప్రవక్తసాంప్రదాయం.అంటే దుప్పటి ఒక మూలను కుడి భుజం చంక క్రింది నుండి తీసుకొని ఎడమ భుజంపైవేసుకోవాలి అదేవిధంగా మొదటి మూడు ప్రదక్షణల్లో "రమ్‌ల్" చేయడం ప్రవక్త(స) సాంప్రదాయం,అంటే మెడనిటారుగా ఉంచుతూ గర్వంగా చిన్న చిన్న అడుగులు వేస్తూ, తొందరగా ముందుకు సాగాలి తవాఫ్ ముగించుకొని మఖామెఇబ్రాహీమ్ వెనుక రెండు రకాతులు నమాజ్ చదవడం ప్రవక్త సాంప్రదాయం, ఒకవేళ అక్కడ సరైన స్థలం దొరక్కపోతే మస్జిద్‌లో ఎక్కడైనా నమాజ్ చేసుకోవచ్చు. అదేవిధంగా మొదటి రకాతులో "ఖుల్‌యాఅయ్యుహల్ కాఫిరూన్" రెండవ రకాతులో "ఖుల్‌హువల్లాహు అహద్" సూరహ్‌ఫాతిహ్ తరువాత పఠించడం ప్రవక్త(స) సాంప్రదాయం.

3. రెండు రకాతుల నమాజ్ చదివిన తరువాత "సఫా" కొండపైకి చేరి సఫామర్వాల మధ్య "సయీ" చేయాలి. అయితే సయీ సఫా నుండి ప్రారంభించాలి మర్వాపై ముగించాలి.

4. సయీ పూర్తి చేసిన తర్వాత తలవెంట్రుకలను కత్తిరించుకోవాలి లేదా తలగీయించుకోవాలి. అయితే తల గీయించుకోవటమే ఉత్తమం, ఈవిధంగా మీ ఉమ్రహ్ పూర్తవుతుంది. ఇప్పుడు మీరు ఇహ్‌రామ్ దుస్తుల్ని తొలగించగలరు, ఇహ్‌రామ్ స్థితిలో ఉన్న నియమనిబంధన లేవీ మీపై ఉండవు.

***హజ్‌విధానం :-***

1. జిల్‌హిజ్జా 8 వతేదీన హాజీ తన నివాస స్థలం నుండి సంపూర్ణ స్నానం చేసి ఇహ్‌రామ్ ధరించి, హజ్ కొరకు తల్‌బియహ్ పఠించాలి వాటి ఎదాలు ఇవి :- **" لبيك حجا "**

**" لبيك اللهم لبيك، لبيك لاشريك لك لبيك، ان الحمد والنعمة لك**
**والملك لاشريك لك "**

2. ఆతరువాత "మినా" వైపు బయలుదేరాలి అక్కడ జుహ్‌ర్, అస్‌ర్, మగ్‌రిబ్, ఇషా, మరియు ఫజ్‌ర్ నమాజులను వాటి సమయాల్లో ఖస్‌ర్ చేసి చదవాలి అంటే నాలుగు రకాతుల నమాజును రెండురకాతులుగా చదవాలి.

3. జిల్‌హిజ్జహ్ 9వ తేదీన సూర్యోదయం అయిన తరువాత అరఫాత్‌కు బయలుదేరాలి. అక్కడ జుహ్‌ర్, అస్‌ర్‌లను ఖస్‌ర్ చేసి చదవాలి అంటే అస్‌ర్ రెండు రకాతులు జుహ్‌ర్ సమయంలోనే ఆచరించాలి. ఆతరువాత సూర్యాస్తమయం అయ్యేవరకు అరఫాత్‌హద్దుల్లోనే ఉండాలి.. ఇంకా ఖిబ్లావైపు తిరిగి దైవధ్యానంలో నిమగ్నుముయి ఉండాలి. అయితే కొండ పైకి ఎక్కడం ప్రవక్త సాంప్రదాయమూ కాదు, దాని వైపు తిరిగే అవసరమూలేదు ఒకవేళ మీరు దాని వెనుక ఉండి, అది ఖిబ్లావైపు ఉన్నా మరేం ఫరవాలేదు.

4. సూర్యుడు అస్తమించగానే అరఫాత్ నుండి ముజ్ దలిఫావైపు బయలుదేరాలి. మగ్‌రిబ్ మరియు ఇషా నమాజులను ఒకేసారి చదవాలి. అయితే ఇషా నమాజును రెండు రకాతులు మాత్రమే చదవాలి ఇంకా రాత్రి ముజ్ దలిఫాలోనే గడపాలి. ఫజ్‌ర్‌నమాజును దాని ప్రారంభ సమయంలోనే ఆచరించాలి. ఆతరువాత ప్రార్ధన, దైవస్మరణలో వెలుగువ్యాపించేవరకు నిమగ్నమయి ఉండాలి. ఆతరువాత సూర్యోదయం అవకముందే మినా వైపుకు బయలుదేరాలి తల్‌బియహ్ పఠిస్తూ ఉండాలి. ముజ్‌దలిఫా నుండి కేవలం 7 కంకరరాళ్ళు ఏరుకోవడం కూడా ప్రవక్త సాంప్రదాయమే, అయితే బలహీనులు, వ్యాధిగ్రస్తులు రాత్రి చివరి జాములో మినాకు బయలు దేరవచ్చును. దీనివల్ల జనసముద్రాని కంటే ముందే జమ్‌రహ ఉఖ్‌బలపై కంకరరాళ్ళు విసరగలరు.

***5. మినా చేరిన తర్వాత క్రింది కార్యాలను ఆచరించాలి :-***

1. మక్కాకు దగ్గరగా ఉన్న జమ్‌ర ఉఖ్‌బను ఒకొక్కటిగా 7 కంకర రాళ్ళు కొట్టాలి ప్రతి కంకరరాయిని విసిరినప్పుడు అల్లాహు అక్బర్ అని పలకాలి.

2. హజ్ ఖుర్ బానీ విధిగా ఉన్నవారు తమ ఖుర్‌బానీని జబహ్ చేయాలి దాన్నుండి తనూ తినాలి పేదలకూ పంచాలి. అయితే తమత్తుఉ, ఖిరాన్‌లలో ఖుర్‌బానీ చేయడం తప్పనిసరివిధి.

3. తలవెంట్రుకలు గీయించు కోవాలి లేదా కత్తిరించుకోవాలి. పురుషులు తలగీయించుకోవటమే ఉత్తమం అయితే స్త్రీలు తమ జడల చివరి భాగం నుండి ఇంచుమించు ఒక ఇంచేకి సమానంగా వెంట్రుకలు కత్తిరించుకోవాలి.

మూడు విషయాలను మాత్రం క్రమంగా ఆచరించాలి. ముందు జమ్‌రహ ఉఖ్‌బపై విసరాలి, ఆతరువాత ఖుర్‌బానీ సమర్పించాలి, ఆతరువాత తలవెంట్రుకలు గీయించాలి. అయితే ఇది సులభసాధ్యమైతేనే. క్రమం సాధ్యం కాకపోయినా కంకరరాళ్ళు విసిరిన తర్వాత తల వెంట్రుకలు కత్తిరించి లేదా గీయించి ఇహ్‌రామ్ దుస్తులను తొలగించుకోవచ్చు. దీన్ని తహల్లుల్ అంటారు. అయితే స్త్రీలకు దూరంగా ఉండాలి. స్త్రీలు తప్ప మిగతా నిబంధనలన్నీ తొలగిపోతాయి.

6. ఇప్పుడు మక్కా బయలుదేరి "తవాఫె జియారత్" "తవాఫె ఇఫాజ" అంటే హజ్ తవాఫ్ చేయాలి. ఆ తరువాత ఒకవేళ హజ్ తమత్తుఉ "చేస్తుంటే సఫామర్వాల మధ్య సయీ చేయాలి. ఒకవేళ హజ్‌ఖిరాన్ లేదా హజ్ ఇఫ్రాద్ చేస్తుంటే ఉమ్‌రహ్‌లో సయీ చేసి ఉంటే ఇప్పుడు మళ్ళీ సయీ చేయనవసరం లేదు.

7. తవాఫ్ మరియు సయీ తరువాత మళ్ళీ రెండవసారి మినా తిరిగి వెళ్ళాలి. పదకొండవ, పన్నెండవ తేదీల రాత్రులు అక్కడ గడపాలి.

8. ఆతరువాత 11,12 తేదీలలో సూర్యుడు వాలిన తర్వాత మూడు జమరాత్‌లకు ఏడేసి కంకరాళ్ళు కొట్టాలి చిన్న జమర నుండి ప్రారంభించాలి. ఆతరువాత దానికన్నా పెద్దదాన్ని, చివరిగా జమర ఉఖబపై విసరాలి కంకర రాళ్ళు విసిరిన ప్రతిసారి "అల్లాహు అక్బర్" అని పలకాలి, చిన్నజమ్‌ర మరియు మధ్య జమర లపై కంకర రాళ్ళు విసిరిన తర్వాత ఖిబ్లావైపు నిలబడి అల్లాహ్‌ను వేడుకోవాలి. అయితే 11,12 తేదీలలో సూర్యుడు వాలక ముందు జమరాత్‌లను కంకర రాళ్ళుతో కొట్టటం ఎంతమాత్రం ధర్మ సమ్మతం కాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

9. 12వ తేదీన కంకరాళ్ళు కొట్టిన తర్వాత ఒక వేళ హాజీ వేళ్ళాలను కుంటే వెళ్ళ వచ్చును, అయితే సూర్యుడు అస్తమించకముందే మినా సరిహద్దులను దాటాలి. ఇంకా ఒకవేళ కోరితే "మినా" లోనే ఉండవచ్చును. అయితే ఉండటమే ఉత్తమం 13వ తేదీన సూర్యుడు వాలిన తర్వాత జమరాత్‌లను కంకరరాళ్ళు కొట్టి అక్కడి నుండి బయలు దేరాలి.

10. స్వదేశానికి తిరిగివెళ్ళినప్పుడు "తవాఫె విదా" అంటే "వీడ్కోలుతవాఫ్" చేయాలి. అంటే బైతుల్లాహ్ చుట్టూ 7 సార్లు ప్రదక్షణ చేయాలి, రెండు రకాతులు నమాజు చేయాలి. అయితే బహిష్టులో, ప్రసవదశలో ఉన్న స్త్రీలపై తవాఫ్ విదా చేయడం తప్పనిసరికాదు.

**హజ్ రకాలు :-** హజ్ మూడు రకాలు ఇవన్నీ ప్రవక్త(స) ద్వారా నిరూపితమై ఉన్నాయి.

1. హజ్ తమత్తుఉ 2. హజ్ ఇఫ్‌రాద్ 3. హజ్‌ఖిరాన్ అయితే వీటన్నిటిలో హజ్ తమత్తుఉ శ్రేష్టమైనదని ప్రామాణిక హదీసుల ద్వారా తెలుస్తుంది.

1. హజ్ తమత్తుఉ :- హజ్ తమత్తుఉను గురించి వెనుకటి పేజీల్లో ప్రస్తావించడం జరిగింది.

2. హజ్ ఇఫ్రాద్ :- హజ్ ఇఫ్రాద్‌లో హాజీ హజ్ కొరకు ఇహ్‌రామ్ ధరించాలి. జిల్ హిజ్జహ్ 8వ తేదీవరకు ఇహ్‌రామ్ స్థితిలోనే ఉండి ఇతర హాజీలతో పాటు మినా బయలు దేరాలి. ఇతరహజ్ కార్యాలను నెరవేర్చాలి.

3. హజ్ ఖిరాన్ :- అంటే హాజీ ఉమ్‌రహ్, హజ్ సంకల్పంతో ఇహ్‌రామ్ ధరించాలి. హజ్ వరకు ఇహ్‌రామ్ స్థితిలోనే ఉండాలి. ఖిరాన్, ఇఫ్రాద్‌ల నియమనిబంధనలు ఒకే విధంగా ఉంటాయి. ఈ రెంటిలో భేదం ఒక్కటే, అదేమిటంటే హజ్ ఖిరాన్ చేసేవ్యక్తి పై ఖుర్‌బానీ తప్పనిసరి అవుతుంది. హజ్ ఇఫ్రాద్ చేసే వ్యక్తికి ఖుర్‌బానీ అవసరం లేదు.

**మస్జిదె నబవీ సందర్శనం :-**

1. హజ్‌కి ముందుగానీ, తరువాతగానీ మదీనా మునవ్వర వెళ్ళి మస్జిదెనబవీని సందర్శించవచ్చును ఎందుకంటే మస్జిదె నబవీలో నమాజ్ ఆచరిస్తే ఇతర మస్జిదుల కంటే 1000 రెట్లు పుణ్యం లభిస్తుంది. అయితే మస్జిదె న బవీని సందర్శించడం హజ్‌లోని ఒక భాగం అని ఎంతమాత్రం భావించరాదు.

2. మస్జిదె నబవీలో ప్రవేశించి రెండు రకాతులు తహియ్యా తుల్‌మస్జిద్ ఆచరించాలి. ఒకవేళ ఫర్జ్ నమాజుకు తక్ బీర్ అయిఉంటే ఫర్జ్ నమాజునే ఆచరించాలి.

3. పురుషులు ప్రవక్త (స) సమాధి ముందు నిలబడి ప్రవక్త (స) కొరకు దరూద్, సలామ్ పఠించవచ్చు. ఆపదాలు ఇలా ఉన్నాయి.

**" السلام عليك أيها النبى ورحمة الله وبركاته صلى الله عليك وجزاك عن أمتك خيرا "**

ఆతరువాత అతని అనుచరులు అబూబకర్ సిద్దీఖ్ (ర) పై సలామ్ పఠించాలి ఆతరువాత అతని మరో అనుచరులు ఉమర్ బిన్‌ఖత్తాబ్ (ర) పైకూడా సలామ్ పఠించాలి.

4. అదేవిధంగా మస్జిదె ఖుబా వెళ్ళి అక్కడ నమాజ్ ఆచరించటం కూడా ప్రవక్త సాంప్రదాయమే.

5. జన్నతుల్ బఖీవెళ్ళి ఉస్మాన్ (ర) మరియు ఇతర ముస్లిముల సమాధులవద్ద నిలబడి సలామ్ పఠించడం కూడా ప్రవక్త సాంప్రదాయమే.

6. పురుషులు ఉహద్‌యుద్ధ అమరవీరుల సమాధులను సందర్శించడం, వారి కొరకు సలామ్ పఠించడం కూడా ప్రవక్త సాంప్రదాయమే.

## సాంప్రదాయబద్ధమైన కొన్ని దుఆలు, ధ్యానాలు, స్మరణలు

ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు :- అన్నిటికంటే గొప్ప (దుఆ) వేడుకోలు అరఫాత్‌రోజు చేసే వేడుకోలు (దుఆ), మరియు అన్నిటికంటే ఉత్తమమైన వచనం నేను, నాకంటే ముందు గతించిన ప్రవక్తలు పలికిన వచనం :-

**" لاإلہ إلا اللہ وحدہ لاشریک لہ لہ الملک ولہ الحمد یحیی ویمیت وھو علی کل شیء قدیر"**

అల్లాహ్ తప్ప సత్య ఆరాధ్యులెవరూ లేరు, అతనికి సాటి ఎవరూ లేరు, సమస్త అధికారాలూ ఆయనకే చెందుతాయి, ఆయనే జీవంపోస్తాడు సమస్త స్తోత్రాలూ ఆయనకే చెందుతాయి, ఆయనే జీవం పోస్తాడు, ప్రాణం తీస్తాడు, ఆయన సమస్త విషయాలపై శక్తిగలవాడు

ఒకప్రామాణిక హదీసులో ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు :- అల్లాహ్‌కు నాలుగు ప్రియమైన విషయాలంటే చాలా ఇష్టం :-

**"سبحان اللہ والحمد للہ ولاإلہ الا اللہ واللہ اکبر"**

అల్లాహ పరిశుద్ధుడు, సమస్త స్తోత్రాలూ అల్లాహ్ కొరకే అల్లాహ్‌తప్ప సత్యఆరాధ్యులెవరూ లేరు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు.

ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు :- రెండువచనాలు నాలుకపై చాలా చిన్నవి, కానీ తూనికలో చాలా బరువైనవి. మరియు రహ్మాన్‌కి ఎంతో ప్రియమైనవి.

**سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ سُبْحَانَ اللهِ الْعَظِيمِ**

గొప్పగుణాలు గల అల్లాహ్ పరిశుద్ధుడు, గొప్పవాడైన అల్లాహ్ పరిశుద్ధుడు. (బుఖారీ)

కష్టసమయాల్లో ప్రవక్త (స) ఇలా ప్రార్థించేవారు :-

**"لا إله إلا الله العظيم الحليم لا إله إلا الله رب العرش العظيم لا إله إلا الله رب السموٰت ورب الأرض ورب العرش الكريم"**

ఎవరూ సాటిలేని అల్లాహ్‌యే గొప్పవాడు, తెలివిగలవాడు.ఎవరూ సాటిలేని అల్లాహ్‌యే గొప్ప సిహాసనానికి అధిపతి, ఎవరూ సాటి లేని అల్లాహ్‌యే భూవ్యాకాశాలకు, కారుణ్య సింహాసనానికి యజమాని. (బుఖారీ)

సఅద్(ర) ఇలా ఉల్లేఖించారు "మేము ప్రవక్త (స) వద్ద ఉన్నాము, అప్పుడు ప్రవక్త (స) ఇలా ప్రశ్నించారు. "మీలో ఎవ్వరైనా వెయ్యి పుణ్యాలు సంపాదించగలరా? అప్పుడు ఒక వ్యక్తి మాలో ఎవ్వరైనా వెయ్యిపుణ్యాలు ఎలా సంపాదించగలరు? అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) వందసార్లు తస్‌బీహ్ పఠించండి, మీకర్మపత్రంలో వెయ్యి పుణ్యాలు లిఖించబడతాయి లేదా వెయ్యిఅపరాధాలు కొట్టివేయబడతాయిగ అని ఉపదేశించారు. (ముస్లిమ్)

**" اللهم إني أعوذبك من زوال نعمتك وتحول عافيتك وفجأة نقمتك وجميع سخطك "**

ఓ అల్లాహ్ నేను నీ అనుగ్రహాల అంతం కావటం నుండి, నీరక్షణ తొలగిపోవడం నుండి, మెరుపుదాడి నుండి, నీ అయిష్టతల నుండి నీశరణు కోరుతున్నాను. (ముస్లిమ్)

**" اللهم مصرف القلوب صرف قلوبنا على طاعتك"**

ఓ అల్లాహ్ హృదయాలను మరల్చేవాడా! మాహృదయాలను నీ విధేయతవైపు మరల్చు). (ముస్లిమ్)

**"اللهم اغفرلي خطيئتي وجهلي واسرافي في امري وما انت اعلم به مني - اللهم اغفر لي هزلي وجدي وخطئي وعمدي وكل ذلك عندي"**

ఓ అల్లాహ్! నా అపరాధాలను, నా అజ్ఞానాన్ని, నా విచ్చలవిడి తనాన్ని, నాకంటే అధికంగా నీకు తెలిసిన వాటిని క్షమించు. ఓ అల్లాహ్! నా సోమరితనాన్ని నాకృషిని, నా అపరాధాన్ని, ఉద్దేశ పూర్వకంగా చేసిన వాటిని, ఇంకా నాలో ఉన్న చెడులను క్షమించు. (బుఖారీ)

**"اللهم إني ظلمت نفسي ظلماً كثيراً ولا يغفر الذنوب إلا انت، فاغفر لي مغفرة من عندك، وارحمني إنك أنت الغفورالرحيم"**

ఓ అల్లాహ్ నన్ను నేను అన్యాయం చేసుకున్నాను. నీ తప్ప ఇతరులెవ్వరూ నన్ను క్షమించలేరు మరినీ క్షమాపణను నన్ను అనుగ్రహించు, నన్ను కరుణించు నిస్సందేహంగా నీవే అత్యంత క్షమించే వాడవు, కరుణించేవాడవు.

(బుఖారీ, ముస్లిమ్)

" اللهم بعلمك الغيب وقدرتك على الخلق أحيني ما علمت الحياة خيراً لي وتوفني إذا علمت الوفاة خيراً لي - اللهم إني أسألك خشيتك في الغيب والشهادة - وأسألك كلمة الحق فى الرضا والغضب وأسألك القصد فى الغنى والفقر - وأسألك نعيما لاينفد وأسألك قرة عين لاتنقطع وأسألك الرضا بعد القضاء وأسألك برد العيش بعد الموت وأسألك لذة النظر إلى وجهك والشوق إلى لقائك فى غير ضرّاء مضرة ولافتنة مضلة اللهم زيّنا بزينة الايمان واجعلنا هداة مهتدين "

ఓ అల్లాహ్! నీవు నీ అగోచరజ్ఞానం ద్వారా, సృష్టితాలపై గల నీఅధికారం ద్వారా ఈజీవితం నాకు లాభకరమైనదిగా నీవు భావించినంతవరకు నన్ను సజీవంగా ఉంచు. ఇంకా మరణం నాకు తగినది అని నీకు అనిపిస్తే నాకు మరణం ప్రసాదించు. ఓ అల్లాహ్! ప్రత్యక్షంగానూ, పరోక్షంగాను నేను నీభీతిని అర్థిస్తున్నాను. అభిమానంలోనూ, ఆగ్రహంలోనూ సత్యవాక్కు పలికే భాగ్యాన్ని అర్థిస్తున్నాను ఇంకా సుఖ దుఃఖాల్లోనూ మధ్య స్థమార్గాన్ని అర్థిస్తున్నాను. ఇంకా తరగని అనుగ్రహాలను గురించి, తరగని కంటి చలువ గురించి అర్థిస్తున్నాను. ఇంకా జాతకంపై సంతృప్తిని, మరణానంతరం సుఖజీవితాన్ని గురించి అర్థిస్తున్నాను. ఎటువంటి ఆటంకం, అభ్యంతరం లేకుండా నిన్ను దర్శించే, నిన్ను కలిసే భాగ్యాన్ని అర్థిస్తున్నాను ఓ అల్లాహ్! మమ్మల్ని విశ్వాసం అందచందాల ద్వారా అలంకరించు. రుజుమార్గ దర్శకుడుగా చేయి. (నసాయి అహ్మద్)

" اللهم إني اسالك من خير ما سألك منه نبيك محمد صلى الله عليه وسلم ونعوذبك من شر ما استعاذ منه نبيك محمد صلى الله عليه وسلم وأنت المستعان وعليك البلاغ ولاحول ولاقوة إلا بالله

ఓ అల్లాహ్! ఏశుభాన్ని గురించైతే నీ ప్రవక్త ముహమ్మద్ (స) నిన్ను కోరారో ఆశుభాన్నే నేను నిన్ను కోరుతున్నాను. ఇంకా ఏ చెడు నుండైతే నీ ప్రవక్త (స) నిన్ను శరణు కోరారో ఆచెడు నుండే నేను కూడా నిన్ను శరణు కోరుతున్నాను. సహాయం కొరకు అర్థించబడేది నువ్వే అల్లాహ్ తప్ప ఏ పట్టగానీ ఏ శక్తి గానీ లేదు. (తిర్మిజి, ఇబ్నెమాజ)

సోదరులారా! మీరు ఎల్లప్పుడు క్షమాపణ, పశ్చాత్తాపం కోరుతూ ఉండాలి. అల్లాహ్‌ను ఉభయలోకాల శుభాలను గురించి అర్థిస్తూ ఉండాలి. ప్రవక్త (స) పై దరూద్ మరియు సలామ్ పంపుతూ ఉండాలి. ప్రవక్త (స) తరచూ ఇలా ప్రార్థించేవారు

"اللهم آتنا فى الدنيا حسنة وفى الآخرة حسنة وقنا عذاب النار"

ఓ అల్లాహ్! మాకు ఇహలోకంలోనూ శుభాన్నే పరలోకంలోనూ శుభాన్నే ప్రసాదించు, ఇంకా మమ్మల్ని నరకాగ్ని నుండి కాపాడు. (బుఖారీ, ముస్లిమ్)

## హజ్ చేసే వారికి కొన్ని ఉపదేశాలు

★**హజ్ చేసేవారి ప్రాముఖ్యత :-** అబూ హురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. హజ్ చేసేవారు, ఉమ్రహ్ చేసేవారు అల్లాహ్ అతిథులు, ఎందుకంటే వారు అల్లాహ్‌ను పిలిచినప్పుడు వారికి సమాధానం లభిస్తుంది ఇంకా వారు క్షమాపణ కోరితే వారిని క్షమించడం జరుగుతుంది. (ఇబ్నెమాజ)

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు. ముగ్గురు వ్యక్తులు అల్లాహ్ అతిథులు, 1. వీరులు 2. హజ్‌చేసేవారు 3. ఉమ్రహ్ చేసేవారు. (నసాయి)

★**ప్రశాంతత, నిబద్ధత :-** హజ్ చేసేవారు హజ్ కార్యాలను అది తవాఫ్ అయినా, సయీ అయినా, రాళ్ళు రువ్వడం (రమీ) అయినా, ఖుర్బానీ అయినా ప్రశాంతంగా క్రమశిక్షణతో పూర్తి చేయాలి. అదేవిధంగా తమ నివాస ప్రాంతాలలో ఉన్నా, వాహనంపై ఉన్నా, మార్గంలో ఉన్నా ఎల్లప్పుడూ ప్రశాంతతతో, క్రమశిక్షణతో మసలు కోవాలి, ఫలితంగా వారూ, ఇతరసోదరులూ సులభాంగా హజ్ పూర్తి చేసుకోగలరు.

★**స్వీకారం మరియు ప్రతిఫలం :-** అబూహురైరహ్ ఉల్లేఖన :- ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు. అశ్లీలకార్యాలకు, దుర్భాషలకు, పరోక్షనిందలకు పాల్పడకుండా హజ్‌పూర్తి చేసిన వ్యక్తి పాపాలనుండి ఎంత పరిశుద్ధత పొందుతాడంటే తాను పుట్టినప్పుడు ఉన్నట్టుగా పరిగణించబడతాడు. (బుఖారీ, ముస్లిమ్)

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.

" العمرة الى العمرة كفارة لما بينهما والحج المبرور ليس له جزاء الا الجنة"

ఒక ఉమ్రహ్ రెండవ ఉమ్రహ్ వరకు జరిగే అపరాధాలకు పరిహారం అవుతుంది హజ్‌కి ప్రతి ఫలం స్వర్గం తప్ప మరేమీ కాదు.

అరఫలోనిలబడటానికి గల ప్రత్యేకత :-

عن عائشة رضى الله عنها ان النبى صلى الله عليه وسلم قال :

«مامن يوم أكثر من أن يعتق الله فيه عبدا من النار من يوم عرفة،

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఉపదేశం "అల్లాహ్ (త) అరఫనాడు అధికసంఖ్యలో ప్రజల్ని నరకాగ్ని నుండి విముక్తి ప్రసాదించినట్లు ఇతర ఏదినాల్లోనూ విముక్తి ప్రసాదించడు. (ముస్లిమ్)

★స్త్రీల హజ్ జిహాద్ అవుతుంది :-

"عن عائشة رضي الله عنها قالت قلت يا رسول الله نرى الجهاد

أفضل الأعمال أفلا نجاهد قال : لا، لكن أفضل الجهاد حج مبرور"

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- నేను ప్రవక్త (స)తో జిహాద్ పుణ్యకార్యాలన్నిటిలో ఉత్తమమైనది, మరి మేమెందుకు జిహాద్ చేయకూడదు అని ప్రశ్నించాను. దానికి ప్రవక్త (స) కాని మీకోసం అన్నిటికంటే ఉత్తమమైన జిహాద్ హజ్ మబ్‌రూర్. అని సమాధానం ఇచ్చారు. (బుఖారీ)

★సయ్యిదుల్ ఇస్తిగ్‌ఫార్ :- షద్దాద్ బిన్ ఔస్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) సయ్యిదుల్ ఇస్తిగ్‌ఫార్‌ను ఇలా బోధించారు.

" اللهم أنت ربي، لا إله إلا أنت خلقتنى وأنا عبدك وأنا على
عهدك ووعدك ما استطعت أعوذ بك من شر ما صنعت أبوء
لك بنعمتك عليّ وأبوء بذنبى فاغفر لي فإنه لايغفر الذنوب إلا
أنت "

ఓ అల్లాహ్! నీవే నాప్రభువు. నీవు తప్ప మరో ఆరాధ్యుడు లేడు నీవు నన్ను పుట్టించావు. నేను నీ దాసుణ్ణి నీతో చేసిన ప్రమాణాన్ని మరియు వాగ్దానాన్ని నాశక్తి మేరకు నెరవేర్చటానికి కృషిచేస్తున్నాను. నేను చేసిన చెడుపనుల కీడు నుండి నీ శరణు కోరుతున్నాను. నీవు నాకు చేసిన ఉపకారాలను ఒప్పుకుంటున్నాను. నాపాపాలను అంగీకరిస్తున్నాను. నన్ను క్షమించు నీవు తప్ప క్షమించే వాడెవడూ లేడు.



ఈ దుఆను ఉదయం గట్టి నమ్మకంతో పఠించిన వ్యక్తి ఒకవేళ సూర్యాస్తమయానికి ముందే మరణిస్తే అతడు స్వర్గంలోనికి ప్రవేశిస్తాడు. అదేవిధంగా రాత్రిపూట గట్టి నమ్మకంతో పఠించిన వ్యక్తి తెల్లవారక ముందే మరణిస్తే అతడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. (బుఖారీ)

## హాజీలవల్ల జరిగే కొన్ని పొరపాట్లు

1. అలసట, కష్టం అనే సాకులతో నమాజులను వాటిసమయాల్లో ఆచరించకుండా అశ్రద్ధకు గురవుతారు.

2. స్త్రీల ఇహ్‌రామ్ దుస్తులను ఒక రంగుకు ప్రత్యేకించడం ఉదా:- పచ్చ, నలుపు లేదా తెలుపు, అయితే స్త్రీలు ఇహ్‌రామ్ తమ సామాన్య దుస్తుల నేదరించవచ్చు. అయితే అవి పురుషులను రెచ్చగొట్టేవిగా, పురుషుల దుస్తుల్లా ఉండకూడదు.

3. ఇహ్‌రామ్ ధరించినప్పటినుండి దాన్ని తొలగించేవరకు కుడి భుజంవిప్పి ఉంచడం, అయితే కేవలం తవాఫ్ ఖుదూమ్ సమయంలోనే తెరచి ఉంచడం ప్రవక్త (స) సాంప్రదాయం!

4. మాసిపోయినా, చిరిగిపోయినా ఇహ్‌రామ్ దుస్తుల్ని మార్చటాన్ని అనర్థంగా భావించటం.

5. ఇహ్‌రామ్ దుస్తులను ధరించినప్పటి నుండి నిషిద్ధాలను పాటించడం, అయితే ఇహ్‌రామ్ స్థితి సంకల్పం తరువాత ప్రారంభమవుతుంది.

6. తవాఫ్ మరియు సయీలలో అనవసరమైన దుఆలను పఠించటం, బిగ్గరగా, సామూహికంగా దుఆలను పఠించడం, ఇది తవాఫ్ చేసేవారిని ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే తవాఫ్ మరియు సయీచేసేవారు ఉభయలోకాల శుభాల కొరకు ప్రార్థించడం లేదా ఖుర్ఆన్ పఠనం లేదా దైవధ్యానంలో వీలయినంత వరకు నిమగ్నమయి ఉండాలి.

7. రుక్నెయమానీని ముద్దు పెట్టుకోవటం లేదా దానివైపు సైగచేయటం అయితే ఒకవేళ కుమ్ములాట లేకుండా ముద్దు పెట్టుకోగలిగితే సరేలేదా సైగ చేయకుండా తవాఫ్ కొనసాగించాలి.

8. తవాఫ్‌లోని రెండు రకాతులను మఖామె ఇబ్రాహీమ్ వెనుక ఆచరించడం తప్పని సరిగా భావించడం, ఇతరులను గుద్దుకుంటూ, తోసుకుంటూ అక్కడ వెళ్ళడానికి ప్రయత్నించడం అవకాశం ఉంటే అక్కడ ఆచరించాలి లేకపోతే మస్జిద్‌లో ఎక్కడ చోటు దొరికితే అక్కడ ఆచరించవచ్చు.

9. తల చుట్టూ నుండి కొన్ని వెంట్రుకలు కత్తిరించడం సరిపోదు తలవెంట్రుకలన్నిటి నుండి కత్తిరించాలి.

10. అరఫాత్‌లో జబలె రహ్మత్ పై ఎక్కడాన్ని తప్పనిసరిగా భావించడం, ఇది-చాలా కష్టమైన పని, దీనివల్ల తమ మిత్రులనుండి తప్పిపోయే ప్రమాదం కూడా ఉంటుంది.

11. అరఫాత్ నుండి తిరుగు ప్రయాణంలో పెద్దశబ్దంతో హారన్‌లు ప్రయోగించుట, వాహనాలను వేగంగా నడుపుట. వీటివల్ల తనకే కాదు ఇతరులకు కూడా ఇబ్బంది కలుగుతుంది.

12. ముజ్‌దలిఫా చేరిన వెంటనే కంకరరాళ్ళను ఏరటంలో నిమగ్న మవుట అయితే కంకరరాళ్ళు ముజ్‌దలిఫా లేదా మినా ఎక్కడినుండైనా ఏరుకోవచ్చు అయితే మగ్‌రిబ్, ఇషానమాజులను ఆచరించిన తరువాతనే విశ్రాంతి తీసుకోవడం తగినది.

13. కొందరు చాలా దూరం నుండి కంకరాల్ళు విసరడం, కంకర రాళ్ళు హౌజ్‌వెలుపలపడటం. ఇది రమీ చేయడంగా పరిగణించ బడదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే కంకర రాళ్ళు స్తంభానికి కొట్టడం తప్పని సరికాదు, అవిహౌజ్‌లో పడితే సరి పోతుంది.

14. కంకరరాళ్ళు కడగటం, నీటితో శుభ్రపరచటం.

15. కొందరు రాళ్ళు రువ్వుతున్నపుడు తక్బీర్లు పలకకుండా షైతాన్‌ను తిడుతూ ఉంటారు. ఇది ప్రవక్త సాంప్రదాయానికి విరుద్ధం.

16. మదీనా మునవ్వర సందర్శించటాన్ని హజ్‌లోని భాగంగా భావించడం, ఇది చాలా పెద్ద పొరపాటు.

17. ప్రవక్త(స) సమాధిని సందర్శించినపుడు శబ్దాన్ని పెంచడం, లేదా ప్రజలను గుద్దుకుంటూ పోవటం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం, అదేవిధంగా నిర్దేశించని దుఆలను పఠించడం, దుఆ చేసేనపుడు ప్రవక్త (స) సమాధి వైపు తిరిగి నిలబడటం ఇవన్ని నిరాధారమైనవి.

★★★★★★★★★★★★★★★★